నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఎన్ఎస్ఐసీఎల్‌లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు

భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఎస్ఐసీఎల్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ **మొత్తం ఖాళీలు:** 51

పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్.

విభాగాలు: బిజినెస్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ, లా అండ్ రికవరీ, కంపెనీ సెక్రటరీ తదితరాలు.

అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ/ సీఏ/ బీఈ/ బీటెక్/ పీజీ డిగ్రీ/ డిప్లొమా/ ఎంబీఏ.

వయసు: 28 ఏళ్లు ఉండాలి.

ఎంపిక: రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.1500.

దరఖాస్తు: ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా.

చిరునామా: Senior General Manager Human Resources The National Small Industries Corporation Limited "NSIC Bhawan" Okhla Industrial Estate New Delhi 110020.

దరఖాస్తుకు చివరి తేదీ: 06.10.2023

వెబ్‌సైట్: www.nsic.co.in/

పీజీసీఐఎల్‌లో 425 డిప్లొమా ట్రైనీలు

న్యూదిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్- దేశ వ్యాప్తంగా పీజీసీఐఎల్ రీజియన్/ కార్పొరేట్ టెలికాం డిపార్ట్‌మెంట్ కార్యాలయాల్లో రీజినల్ రిక్రూట్‌మెంట్ స్కీం కింద డిప్లొమా ఇంజినీర్ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. రాత పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఏడాది శిక్షణ కింద రూ.27,500 స్టైపెండ్ అందుతుంది. శిక్షణ అనంతరం జూనియర్ ఇంజినీర్ గ్రేడ్-4 హోదాలో నియమితులవుతారు.

రీజియన్: నార్తర్న్, ఈస్టర్న్, నార్త్- ఈస్టర్న్, సదరన్, వెస్టర్న్, ఒడిషా ప్రాజెక్ట్స్, కార్పొరేట్ సెంటర్.

డిప్లొమా ట్రైనీ: 425 పోస్టులు (యూఆర్- 214, ఓబీసీ- 82, ఎస్సీ- 67, ఎస్టీ- 24, ఈడబ్ల్యూఎస్- 38, పీహెచ్- 32, ఎక్స్ సర్వీస్‌మెన్- 38, డీఎక్స్ ఎస్ఎం- 12)

విభాగాలు: ఎలక్ట్రికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్.

అర్హత: కనీసం 70% మార్కులతో గుర్తింపు పొందిన టెక్నికల్ బోర్డు/ ఇనిస్టిట్యూట్ నుంచి ఇంజినీరింగ్ విభాగంలో డిప్లొమా (ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్- పవర్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ ఇంజినీరింగ్/ పవర్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్/ టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్).

వయసు: 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఎంపిక: రాత పరీక్ష (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), సర్టిఫికెట్ల వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామ్ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.300.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23.09.2023.

రాత పరీక్ష తేదీ: అక్టోబర్-2023.

వెబ్‌సైట్: https://www.powergrid.in/

ఎన్‌జేవీఎన్ లిమిటెడ్‌లో ...

భారత ప్రభుత్వ మినీరత్న సంస్థ అయిన ఎన్‌జేవీఎన్ లిమిటెడ్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వం, హిమాచల్ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో పని చేస్తుంది.

★ **మొత్తం ఖాళీలు:** 153

పోస్టులు: ఫీల్డ్ ఇంజినీర్, ఫీల్డ్ ఆఫీసర్.

విభాగాలు: పీఈఆర్, ఆర్కిటెక్చర్, ఐటీ, ఎఫ్ అండ్ ఏ, మెకానికల్, ఎలక్ట్రికల్, ఓఎల్, లా, సేఫ్టీ, ఎన్విరాన్‌మెంట్, హ్యూమన్ రిసోర్స్, జియాలజీ తదితరాలు.

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో గ్రాడ్యుయేషన్/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ సీఎంఏ/ బీఈ/ బీటెక్/ ఎంఎస్సీ/ ఎంటెక్/ పీజీ.

వయసు: 30 ఏళ్లు ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్ష/ రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.600.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 09.10.2023.

వెబ్‌సైట్: https://sjvn.nic.in/

ఎన్‌జేవీఎన్ లిమిటెడ్‌లో ఫీల్డ్‌స్టాఫ్

ఎన్‌జేవీఎన్ లిమిటెడ్ 155 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: జూనియర్ ఫీల్డ్ ఇంజినీర్, జూనియర్ ఫీల్డ్ ఆఫీసర్.

విభాగాలు: పీఈఆర్, ఆర్కిటెక్చర్, ఐటీ, ఎఫ్ అండ్ ఏ, మెకానికల్, ఎలక్ట్రికల్, ఓఎల్ తదితరాలు.

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ సీఎంఏ/ మాస్టర్స్ డిగ్రీ.

వయసు: 30 ఏళ్లు ఉండాలి.

ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.300.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 09.10.2023.

వెబ్‌సైట్: https://sjvn.nic.in/

కొచ్చిన్ షిప్‌యార్డ్-22 ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టులు

భారత ప్రభుత్వ మినీరత్న సంస్థ.. కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (సీఎస్ఎల్) 22 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: ప్రాజెక్ట్ ఆఫీసర్‌లు.

విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఐటీ.

అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో కనీసం 60 శాతం మార్కులతో ఇంజినీరింగ్ డిగ్రీ/ మాస్టర్స్ డిగ్రీ.

అనుభవం: కనీసం 02 ఏళ్ల పని అనుభవం ఉండాలి.

వయసు: 30 ఏళ్లు ఉండాలి.

ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.700.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 05.09.2023

వెబ్‌సైట్: https://cochinshipyard.in/

కేంద్రంలో ఖాకీ కొలువులు

దిల్లీ పోలీస్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) ప్రకటన విడుదల చేసింది. అన్ని విభాగాల్లోనూ 7547 ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులకు దేశవ్యాప్తంగా ఎవరైనా పోటీ పడవచ్చు. ఇంటర్మీడియట్ విద్యార్హతతో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ పరీక్ష, ఫిజికల్, మెడికల్ టెస్టులతో నియామకాలుంటాయి. రాష్ట్ర స్థాయి పోలీసు ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్నవారు, కేంద్ర సర్వీసులపై ఆసక్తి ఉన్న వారు వీటిని ప్రయత్నించవచ్చు.

తెలుగు రాష్ట్రాల్లో ఖాకీ ఉద్యోగాలంటే యువతరానికి ప్రత్యేకమైన క్రేజ్. లక్షల సంఖ్యలో అభ్యర్థులు పోటీపడుతుంటారు. కానీ అవకాశం మాత్రం కొందరికే దక్కుతోంది. ఈ యూనిఫారం ఉద్యోగంపై ఆసక్తి ఉన్నవారు దిల్లీలో ఎగ్జిక్యూటివ్ కానిస్టేబుల్ పోస్టులను ప్రయత్నించవచ్చు. అయితే ఈ అవకాశం వచ్చినవారు దిల్లీ పరిధిలోనే విధులు నిర్వర్తించాలి. ఇది కేంద్రప్రభుత్వ ఉద్యోగం. వీరికి లెవెల్-3 మూలవేతనం రూ.21,700 అందుతుంది. అన్ని అలవెన్సులతోనూ వీరు మొదటి నెల నుంచే రూ.40,000 జీతం అందుకోవచ్చు. కంప్యూటర్ బేస్డ్ పరీక్ష, దేహదార్ఢ్య, శారీరక ప్రమాణ, వైద్య పరీక్షలతో నియామకాలుంటాయి.

పరీక్షలో..

ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. చొప్పున వంద ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్/ హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. పార్ట్-ఏ జనరల్ నాలెడ్జ్/వర్తమానాంశాలు 50 ప్రశ్నలు, పార్ట్-బీ రీజనింగ్ 25, పార్ట్-సీ న్యూమరికల్ ఎబిలిటీ 15, పార్ట్-డీ కంప్యూటర్ ప్రాథమికాంశాల నుంచి 10 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 90 నిమిషాలు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు తగ్గిస్తారు. ఇందులో అర్హత సాధించడానికి జనరల్ అభ్యర్థులు 35, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈబీసీలు 30 మార్కులు పొందాలి. ఎన్‌సీసీ సీ సర్టిఫికెట్ ఉన్నవారికి 5, బీ ఉంటే 3, ఏకి 2 బోనస్ మార్కులు దక్కుతాయి. అలాగే రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీలో డిగ్రీ లేదా పీజీ డిప్లొమా పూర్తి చేసుకున్నవారికీ అదనపు మార్కులు ఉన్నాయి. పరీక్షలో అర్హుల జాబితా నుంచి మెరిట్, రిజర్వేషన్ ప్రకారం విభాగాల వారీ ఖాళీలకు 12 రెట్ల సంఖ్యలో అభ్యర్థులను తర్వాతి దశ.. ఫిజికల్ ఎండ్యూరెన్స్, ఫిజికల్ మెజర్‌మెంట్స్ (పీఈ అండ్ ఎంటీ)కు ఆహ్వానిస్తారు. వీటిని దిల్లీలోనే నిర్వహిస్తారు.

పీఈ అండ్ ఎంటీ

పురుషులు: 1600 మీటర్ల దూరాన్ని 6 నిమిషాల్లో పరుగెత్తాలి. ఇందులో విజయవంతమైనవారు మూడు ప్రయత్నాల్లో కనీసం ఒకసారైనా.. 14 అడుగులకు లాంగ్ జంప్, 3.9 అడుగుల ఎత్తుకు హైజంప్ చేయాలి. 170 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఎస్టీలైతే 165 సెం.మీ. సరిపోతుంది. ఛాతీ విస్తీర్ణం 81 సెం.మీ. ఉండాలి. ఎస్టీలైతే 76 సెం.మీ. చాలు. ఊపిరి పీల్చినపుడు కనీసం 4 సెం.మీ. పెరగాలి.

మహిళలు: 1600 మీటర్ల దూరాన్ని 8 నిమిషాల్లో పరుగెత్తాలి. ఇందులో విజయవంతమైనవారు మూడు ప్రయత్నాల్లో కనీసం ఒక్కసారి.. 10 అడుగుల దూరానికి లాంగ్ జంప్, 3 అడుగుల ఎత్తుకు హైజంప్ చేయాలి. ఎత్తు 157 సెం.మీ. ఉండాలి. ఎస్సీ, ఎస్టీలైతే 155 సెం.మీ. సరిపోతుంది. పీఈ అండ్ ఎంటీ విభాగానికి మార్కులు లేవు. నిర్దేశిత ప్రమాణాలు ఉండి, లక్ష్యాలను పూర్తిచేస్తే చాలు. ఇందులో విజయవంతమైనవారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అందులో ఏ సమస్య లేనివారిని ఉద్యోగానికి పరిగణనలోకి తీసుకుంటారు. తుది నియామకాలు ఆన్‌లైన్ పరీక్ష మార్కుల మెరిట్ ప్రకారం చేపడతారు.

సగం ప్రశ్నలు ఆ విభాగం నుంచే!

- పరీక్షను ఇంటర్మీడియట్ విద్యార్హతతో నిర్వహిస్తున్నప్పటికీ ప్రశ్నల స్థాయి పదో తరగతిని మించదు. అందువల్ల ప్రకటనలో పేర్కొన్న సిలబస్ ప్రకారం ప్రాథమికాంశాలు బాగా చదువుకోవాలి.
- ఈ పరీక్షలో అధిక ప్రాధాన్యం జనరల్ నాలెడ్జ్, వర్తమాన వ్యవహారాలకు కల్పించారు. సగం ప్రశ్నలు ఈ విభాగం నుంచే వస్తాయి. అందువల్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దీనిలో ఎక్కువ మార్కులు పొందినవారే విజేతలు కాగలరు.

ఇంటర్‌తో 7547 ఎగ్జిక్యూటివ్ కానిస్టేబుళ్లు

- ప్రాథమిక సన్నద్ధత పూర్తయిన తర్వాత ప్రతి విభాగంలోనూ అంశాల వారీ వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి.
- సమగ్రమైన పుస్తకాలు రెండు లేదా మూడు తీసుకుని, వాటినే బాగా చదవాలి.
- గత ప్రశ్నపత్రాలు గమనించాలి. విభాగాలు, అంశాల వారీ.. ఏ తరహాలో ప్రశ్నలు వస్తున్నాయో పరిశీలించి, అందుకు సరిపోయేలా సన్నద్ధత కొనసాగించాలి.
- ఎస్ఎస్సీ కానిస్టేబుల్, ఎంటీఎస్ పాత ప్రశ్నపత్రాలను సాధన చేయడమూ ప్రయోజనమే.
- సిలబస్ ప్రకారం బాగా చదివి, మాదిరి ప్రశ్నలు సాధన చేయడం పూర్తయిన తర్వాత నవంబరులో కనీసం పది నమూనా పరీక్షలు రాయాలి. ఇలా రాస్తున్నప్పుడు సమయ నిబంధనను కచ్చితంగా పాటించాలి.
- జవాబులను సరిచూసుకుని వెనుకబడిన విభాగాలకు అదనపు సమయం కేటాయించుకోవాలి. పాత తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలి.
- ప్రతి పరీక్షలోనూ కనీసం 60 మార్కులు పొందగలిగితే విజయవంతం అయినట్లే.

ముఖ్య వివరాలు

ఖాళీలు: మొత్తం 7547. (పురుషులకు 4453, మహిళలకు 2491, ఎక్స్ సర్వీస్‌మెన్ 266, ఎక్స్ సర్వీస్‌మెన్ కమాండో 337)

విద్యార్హత: ఇంటర్మీడియట్

వయసు: జులై 1, 2023 నాటికి 18-25 ఏళ్లలోపు ఉండాలి. జులై 2, 1998 - జులై 1, 2005 మధ్య జన్మించినవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలు ఐదేళ్లు, ఓబీసీలు మూడేళ్లు గరిష్ఠ వయసులో మినహాయింపు పొందవచ్చు.

ఫీజు: రూ.వంద. మహిళలు, ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 30

కంప్యూటర్ బేస్డ్ పరీక్ష: డిసెంబరులో నిర్వహిస్తారు (తేదీల వివరాలు తర్వాత ప్రకటిస్తారు)

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: ఏపీలో.. చీరాల, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయనగరం, విజయవాడ, విశాఖపట్నం. తెలంగాణలో.. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్. **వెబ్‌సైట్:** https://ssc.nic.in/

ప్రశ్నలు ఏ అంశాల్లో?

జీకే/ వర్తమాన అంశాలు: రోజువారీ సంఘటనల నుంచే ఈ ప్రశ్నలు వస్తాయి. తాజా అంశాల్లో అభ్యర్థి అవగాహనను పరిశీలించే విధంగా వీటిని సంధిస్తారు. భారత్, పొరుగు దేశాలు, క్రీడలు, చరిత్ర, సంస్కృతి, భౌగోళిక స్థితిగతులు, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ, భారత రాజ్యాంగం, వైజ్ఞానిక పరిశోధనలు.. మొదలైన అంశాలపై ప్రశ్నలుంటాయి. వీటిని ఎదుర్కోవడానికి ఎందులోనూ ప్రత్యేక ప్రావీణ్యం అవసరం లేదు. ఏదైనా పత్రికను రోజూ చదువుకుని ముఖ్యాంశాలు నోట్సు రాసుకోవాలి. క్రీడల్లో విజేతలు, అవార్డులు, సభలు, సమావేశాలు, పొరుగు దేశాల్లోని ముఖ్య పరిణామాలు, వాటితో మనదేశ సంబంధాలు, పుస్తకాలు-రచయితలు.. వీటికి ప్రాధాన్యమివ్వాలి. అలాగే 8,9,10 తరగతుల సోషల్, సైన్స్ పాఠ్యాంశాల్లోని ముఖ్యాంశాలు చదువుకుంటే సరిపోతుంది. ఇస్రో తాజా అంతరిక్ష ప్రయోగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. జనవరి 2023 నుంచి ముఖ్య పరిణామాలపై దృష్టి సారిస్తే ఎక్కువ మార్కులు పొందవచ్చు.

రీజనింగ్: నాన్ వెర్బల్ ప్రశ్నలు ఉంటాయి. ఎనాలజీ, పోలికలు, భేదాలు, స్పేషియల్ విజువలైజేషన్/ఓరియంటేషన్, విజువల్ మెమరీ, డిస్క్రిమినేషన్, అబ్జర్వేషన్, రిలేషన్‌షిప్ కాన్సెప్టులు, అరిథ్‌మెటికల్ రీజన్స్ అండ్ ఫిగర్ క్లాసిఫికేషన్, అరిథ్‌మెటికల్ నంబర్ సిరీస్, నాన్ వెర్బల్ సిరీస్, కోడింగ్-డీకోడింగ్.. అంశాల్లో ప్రశ్నలు వస్తాయి. గణితం లోని ప్రాథమికాంశాలపై పట్టు పెంచుకుని, వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేస్తే, తక్కువ సమయంలో ఎక్కువ సమాధానాలు గుర్తించవచ్చు.

న్యూమరికల్ ఎబిలిటీ: అంకెలతో ముడిపడే ప్రశ్నలే ఎక్కువగా అడుగుతారు. అంకెల మధ్య సంబంధం, శాతాలు, సగటు, భిన్నాలు, నిష్పత్తి, సరాసరి, లాభనష్టాలు, కాలం-పని, కాలం-దూరం, వడ్డీ, డిస్కౌంట్, కొలతలు, క.సా.గు., గ.సా.భా., వైశాల్యాలు, ఘనపరిమాణాలు మొదలైన అంశాల్లో ప్రశ్నలు వస్తాయి. వీటిలో దాదాపు అన్నీ హైస్కూల్ మ్యాథ్స్ పుస్తకాల్లోనివే. వాటిని బాగా చదువుకుని వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేస్తే సరిపోతుంది.

కంప్యూటర్స్: ప్రాథమికాంశాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్ వర్డ్, కమ్యూనికేషన్, ఇంటర్నెట్, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ, వెబ్ బ్రౌజర్లు, సెర్చ్ ఇంజిన్లు, ఈమెయిల్, యూఆర్ఎల్, హెచ్‌టీటీపీ, వెబ్‌సైట్లు, బ్లాగులు, చాట్, వీడియో కాన్ఫరెన్స్‌లు.. వీటి గురించి తెలుసుకోవాలి.

సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్ ఎలా?

సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేసి ఒక సంస్థలో ఉద్యోగం చేస్తున్నాను. ఇప్పుడు ఎస్‌సీఎం (సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) రంగం వైపు వెళ్లాలనుంది. ఎంబీఏ చదవాలనుకుంటున్నాను. ఈ కోర్సును దూరవిద్యలో అందించే యూనివర్సిటీలు, ఫీజు వివరాలు చెప్పండి. - విశ్వనాథ్

ముందుగా మీరు సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్ (ఎస్‌సీఎం) కోర్సును ఎందుకు చదవాలనుకుంటున్నారు.. ఇది చదివాక ఏ రంగంలో, ఏ ఉద్యోగంలో స్థిరపడాలనుకుంటున్నారు.. అనే విషయాలపై స్పష్టత అవసరం. సాధారణంగా సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్ ఎంబీఏలో ఒక స్పెషలైజేషన్‌గా కానీ, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌లో ఒక సబ్జెక్ట్‌గా కానీ ఉంటుంది. కొన్ని యూనివర్సిటీలు ప్రత్యేకమైన ఎంబీఏ-ఎస్‌సీఎం కోర్సును కూడా అందిస్తున్నాయి. చాలా ప్రైవేటు యూనివర్సిటీలు ఆన్‌లైన్‌లోనూ ఎస్‌సీఎం ఎంబీఏ అందిస్తున్నాయి. మణిపాల్, నార్సీమోన్జి, సింబయాసిస్, లఫ్ఫీ ప్రొఫెషనల్, శివనాడార్, ఎస్ఆర్ఎం, శాస్త్ర, డీవై పాటిల్, కోనేరు లక్ష్మయ్య, విజ్ఞాన్, జైన్ యూనివర్సిటీలతోపాటు మరికొన్ని యూనివర్సిటీల్లో కూడా ఈ కోర్సు ఎంబీఏ/పీజీ డిప్లొమా ప్రోగ్రామ్‌ల్లో అందుబాటులో ఉంది.

ఫీజు విషయానికొస్తే.. ఒక్కో విద్యా సంస్థలో, ఒక్కో రకంగా ఉంటోంది. మన దేశంలో నాలుగు సెమిస్టర్లతో కూడిన రెండు సంవత్సరాల ఎంబీఏ - సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్ కోర్సుకు కనీసం రూ. యాభై వేలు చెల్లించాలి. ఏదైనా యూనివర్సిటీని ఎంచుకునే ముందు.. ఆ యూనివర్సిటీకి, కోర్సుకు ప్రభుత్వ గుర్తింపు ఉందో లేదో నిర్ధారించుకోవాలి. అయితే ఎంబీఏ లాంటి ప్రొఫెషనల్ కోర్సులను దూరవిద్య ద్వారా కాకుండా రెగ్యులర్‌గా చదివితేనే ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తొలి నెల నుంచే లక్ష జీతం!

భారతీయ తీర రక్షక దళం అసిస్టెంట్ కమాండెంట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలచేసింది. ఎంపికైనవాళ్లు గ్రూప్ ఎ గెజిటెడ్ ఆఫీసర్ పోస్టు సొంతం చేసుకోవచ్చు. ఆకర్షణీయ వేతనం, ప్రోత్సాహకాలూ అందుకోవచ్చు. పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టులతో నియామకాలుంటాయి. గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హులకు ఆప్టిట్యూడ్ టెస్టు ఆబ్జెక్టివ్ తరహాలో ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది. ప్రశ్నపత్రానికి 400 మార్కులు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు చొప్పున మొత్తం వంద ప్రశ్నలు వస్తాయి. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు.

- జనరల్ డ్యూటీ, టెక్నికల్ విభాగాలకు దరఖాస్తు చేసుకున్నవారికి స్టేజ్-1లో.. ఇంగ్లిష్, రీజనింగ్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ సైన్స్ అండ్ మ్యాథమెటికల్ ఆప్టిట్యూడ్, జనరల్ నాలెడ్జ్ ఒక్కో సబ్జెక్టులోనూ 25 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు.
- ఋణాత్మక మార్కులు లేవు. లా విభాగానికి దరఖాస్తు చేసుకున్నవారు నేరుగా స్టేజ్-2 రాసుకోవచ్చు.

జనరల్ డ్యూటీ, టెక్నికల్ విభాగాల్లో స్టేజ్-1లో అర్హత సాధించినవారికి స్టేజ్-2 పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా కంప్యూటరైజ్డ్ కాగ్నిటివ్ బ్యాటరీ టెస్టు (సీసీబీటీ), పిక్చర్ పర్సెప్షన్ అండ్ డిస్కషన్ టెస్టు (పీపీఅండ్‌డీటీ) ఉంటాయి. సీసీబీటీ ఆంగ్ల మాధ్యమంలో, ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు. పీపీ అండ్ డీటీ కోసం ఆంగ్లం/ హిందీలో మాట్లాడాలి.

స్టేజ్-2 అర్హత పరీక్ష మాత్రమే. ఇందులో ఎంపికైనవారికి స్టేజ్-3 నిర్వహిస్తారు. ఇందులో సైకలాజికల్ పరీక్షలు, గ్రూప్ టాస్క్, ఇంటర్వ్యూ ఉంటాయి. స్టేజ్-3లోనూ మెరిస్తే స్టేజ్-4లో భాగంగా మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో నిలిచినవారికి స్టేజ్-5లో భాగంగా స్టేజ్-1, 3ల్లో సాధించిన మార్కుల ప్రకారం మెరిట్ లిస్టు తయారు చేసి, ఖాళీలకు అనుగుణంగా అర్హులను శిక్షణకు తీసుకుంటారు. ఉద్యోగానికి ఎంపికైన వారి వివరాలు కోస్టు గార్డు వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు.

అర్హతలు

పోస్టు: అసిస్టెంట్ కమాండెంట్లు (గ్రూప్-ఎ గెజిటెడ్ ఆఫీసర్)

1) జనరల్ డ్యూటీ (పురుషులు)

ఖాళీలు: 25 **అర్హత:** కనీసం 60శాతం అగ్రిగేట్ మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ. ఇంటర్మీడియట్‌లో మ్యాథ మెటిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులు పొంది ఉండాలి. **వయసు:** అభ్యర్థులు 01.07.1998 - 30.06.2002 మధ్య జన్మించి ఉండాలి.

2) టెక్నికల్ పురుషులు (మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్)

ఖాళీలు: 20 **అర్హత:** కనీసం 60 శాతం అగ్రిగేట్ మార్కులతో నిర్దేశిత బ్రాంచీల్లో బీఈ/బీటెక్. అలాగే ఇంటర్ ఎంపీసీ లేదా డిప్లొమాలోనూ 55 శాతం మార్కులు ఉండాలి.

వయసు: 01.07.1998 - 30.06.2002 మధ్య జన్మించి ఉండాలి.

3) లా (పురుషులు, మహిళలు)

ఖాళీలు: 1 **అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో లా డిగ్రీ. **వయసు:** 01.07.1993 - 30.06.2002 మధ్య జన్మించి ఉండాలి. పై అన్ని పోస్టులకూ ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి. 157 సెం.మీ. ఎత్తు, అందుకు తగ్గ బరువు ఉండాలి. ఆఖరు సంవత్సరం కోర్సులు చదువుతోన్న విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తులు: సెప్టెంబరు 15 సాయంత్రం 5:30 వరకు స్వీకరిస్తారు.
పరీక్ష ఫీజు: రూ.250. ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు.
పరీక్షలు: స్టేజ్-1 డిసెంబరులో, స్టేజ్-2 జనవరిలో నిర్వహిస్తారు.
వెబ్‌సైట్: https://joinindiancoastguard.cdac.in/cgcat/

ఉద్యోగంలో...

వీరికి ఐఎన్ఏ, ఎజిమాళలో 22 వారాల శిక్షణ నిర్వహిస్తారు. దాన్ని విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నవారిని అసిస్టెంట్ కమాండెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఈ సమయంలో రూ.56,100 మూలవేతనం చెల్లిస్తారు. డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు అన్నీ కలిపి తొలి నెల నుంచే రూ.లక్షకుపైగా జీతం అందుకోవచ్చు. తక్కువ వ్యవధిలోనే డెప్యూటీ కమాండెంట్, కమాండెంట్ హోదాలు పొందవచ్చు. భారత సముద్ర తీరాన్ని కాపాడటం వీరి ప్రాథమిక విధి. అక్రమ చొరబాట్లను అడ్డుకోవాలి. ప్రమాదంలో చిక్కుకున్న మత్స్యకారులనూ రక్షించాలి. కింది స్థాయి ఉద్యోగులకు దిశానిర్దేశం చేయాలి.

త్రూ ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

లింగ్విస్టిక్స్ ఇంగ్లిష్ టీచింగ్

సంస్థ: గ్లోబల్ ట్రెండ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 15
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఆన్‌లైన్ టీచింగ్, సబ్జెక్ట్ మేటర్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f2dc3d

బ్రాండ్ మేనేజ్‌మెంట్

సంస్థ: ది హమ్మీ గ్రూప్ **స్టైపెండ్:** నెలకు రూ.1,000 **దరఖాస్తు గడువు:** సెప్టెంబరు 30
అర్హతలు: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫేస్‌బుక్ యాడ్స్, సోషల్ మీడియా మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/cbeaef

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: సోమిల్ షా
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 14
అర్హతలు: క్లయింట్ రిలేషన్‌షిప్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, లీడ్ జనరేషన్, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/74a190

వీడియో మేకింగ్